# రైతుల సంక్షేమమే లక్ష్యం



రైతులకు మందులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

• ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర, అక్టోబర్ 6 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని బీడు భూములను సాగులోకి తీసుకోరావడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద గోప్లాపూర్ గ్రామ సమీపంలో వాగు లో రూ.10కోట్లతో చెక్ డ్యాం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సమీపంలో వాగులు ఉన్న గత పాలకులు పట్టించుకోక పోవడంతో మండలంలో ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా బీడుభూములు కనిపించేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గంలోని వాగుల సమీపం లో చెక్‌డ్యాంలు నిర్మాణం చేయడంతో చెక్‌డ్యాం కు అటుఇటు కిలోమీటర్ల మేరకు నీరు నిల్ల ఉండడంతో గ్రామాల్లో బోరుబావుల్లో పుష్కలంగా రిచార్జీ అవుతుందన్నారు. దీంతో గ్రామాల్లో సాగు అధికంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అనంతరం గోప్లాపూర్, బస్వాపూర్, వెంకటాయపల్లి తదితర గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

**పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం**

గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాయపల్లిలో 65 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం కోసం రూ.3.27కోట్ల నిధులు మంజూరు కావడంతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి 65 ఇండ్లు మంజూరు చేసిందన్నారు. గృహలక్ష్మి పథకం కింద 20 మందిని ఎంపిక చేశామని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఎస్సీ, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా గ్రామీణ క్రీడాకారులకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను వెంకటాయపల్లి, గద్దెగూడెం గ్రామానికి చెందిన యువకులకు అందజేశారు.

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

గ్రామీణ ప్రాంతంలోని రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాయపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలోని రైతుల పశువులకు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ఆ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పశువులు ఎవైనా అనారోగ్యానికి గురైతే వెంటనే సంబంధిత పశువైద్య సిబ్బంది సలహాలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, యుగేందర్‌రెడ్డి, కొండా రెడ్డి, బాలరాజు, రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల పశువైద్యాధికారి జీసన్‌అలీ, నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలాల్లో**

దేవరకద్ర(రూరల్)(కౌకుంట్ల), అక్టోబర్ 6 : తెలంగాణలో అభివృద్ధికి మారుపేరు అంటే కేసీఆర్ సర్కార్ అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామం నుంచి కౌకుంట్ల రైల్వేస్టేషన్ రోడ్డు వరకు రూ.3కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. దాసర్‌పల్లి నుంచి వెంకటగిరి వరకు రూ.3కోట్లతో బీటీ రోడ్డు పనులను, తిర్మలాపూర్‌లోని ఊకచెట్టు వాగు వద్ద రూ.20.96 కోట్లతో, చింతకుంట మండలం నెల్లికొండి గ్రామ శివారులో రూ.15.29కోట్లతో, వడ్డేమాన్ గ్రామ శివారులో రూ.12కోట్లతో చెక్‌డ్యాంలకు భూమిపూజలు చేసి పనులను ప్రారంభించారు. అలాగే వడ్డేమాన్‌లో రూ.20లక్షలతో నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. రాజోలిలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పుట్టపల్లిలో 'మన ఊరు–మనబడి' ద్వారా మంజూరైన అదనపు పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీలు అన్నపూర్ణ, రాజేశ్వరీ, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచులు హరిత, కృష్ణవేణి, ఎంపీటీసీ కిష్టన్న, మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, కోట రాము పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలమూరు, అక్టోబర్ 6 : మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని మాచన్‌పల్లితండాలో రూ.15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.12లక్షలతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య మహిళా భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. వెంకటాపూర్‌లో రూ.62.70లక్షలతో నిర్మించిన నూతన రోడ్డు, రూ.2.55కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి రూ.10లక్షలతో నిర్వహించనున్న కమ్యూనిటీ హాల్ పనులకు భూమిపూజ చేశారు. రూ.5లక్షలతో సీసీ రోడ్డును ప్రారంభించారు. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి వడ్ల వెంకటయ్య మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ సుధాశ్రీ, వైస్ ఎంపీపీ అనిత, సర్పంచ్ మంగమ్మ, గ్రామాధ్యక్షుడు కృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 6 : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్‌నగర్ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 7వ వార్డులో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ పూట ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా చీరలు పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను మహిళలు సంబురంగా జరుపుకోవాలని చైర్మన్ అన్నారు. పలు వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

## వాలీబాల్ టోర్నీని విజయవంతంగా నిర్వహించాలి

• డీఈవో రవీందర్



స్టేట్‌వాలీబాల్ టోర్నీ ప్రొసీడింగ్ అందజేస్తున్న డీఈవో రవీందర్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 6 : రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీని విజయవంతంగా నిర్వహించాలని డీఈవో రవీందర్ అన్నారు. జిల్లాలో ని రాజాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో త్వరలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో వాలీబాల్ టోర్నీ ప్రొసీడింగ్స్ రాజాపూర్ హైస్కూల్ పీడీ వడెన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ టోర్నీల నిర్వహణలో రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్‌కు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. పారదర్శకంగా పోటీల నిర్వహణ, జట్ల ఎంపికలు ఉండాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీఎంవో బాలూయాదవ్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రమేశ్‌బాబు, దూమర్ల నిరంజన్, జగన్‌మోహన్‌గౌడ్, జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రటరీ నిరంజన్‌రావు, ఎస్‌జీఎఫ్ సహాయ కార్యదర్శి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, సూర్యప్రకాశ్‌రావు, మొయిన్, కృష్ణయ్య, అరుణదేవి, శారదబాయి, ఉమాదేవి, మేరిపుష్ప, అరుణజ్యోతి, గీత పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

జడ్చర్ల, అక్టోబర్ 6 : జడ్చర్ల మండలం దేవునిగుట్టతండాకు చెందిన వినయ్‌కు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ రాములునాయక్ అందజేశారు. వినయ్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోదా దవాఖానలో చికిత్స పొందారు. అతని కుటుంబ పరిస్థితి బాగాలేకపోవడంతో విషయాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి సర్పంచ్‌రాములునాయక్ తీసుకెళ్లగా అతడికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.60వేలు మంజూరు చేయించారు. ఆ చెక్కును శుక్రవారం రాములునాయక్ వినయ్‌కి అందజేశారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు బాబునాయక్, శంకర్‌నాయక్, వెంకట్‌నాయక్, శ్రీను, రవి పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ రాములు నాయక్

## నేడు పీఏసీసీఎస్ గోదాం ప్రారంభం

జడ్చర్లటౌన్, అక్టోబర్ 6 : మున్సిపాలిటీ పరిధిలోని నాగసాల గ్రామ శివారులో రూ.1.84కోట్లు నిధులతో 2,500 మెట్రిక్ టన్నులు నిల్వ సామర్థ్యం గల నూతన పీఏసీసీఎస్ గోదాంను శనివారం ఉదయం 9 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు బాదేపల్లి సింగిల్‌విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితోపాటు జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సింగిల్‌విండో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

కోయిలకొండ, అక్టోబర్ 6 : మండలంలో శనివారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య తెలిపారు. కొత్లాబాద్, మల్లాపూర్, సురారం, కోయిలకొండ, ఖాజీపూర్, కేశ్వాపూర్, ఇబ్రహీంనగర్, శేరి వెంకటాపూర్‌లో పర్యటించి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, అక్టోబర్ 6 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ఎంపిక పరీక్షకు 8వ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రవీందర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులు రూ.50 చొప్పున ఆన్‌లైన్ ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా ఈనెల 13వ తేదీలోగా చెల్లించి వివరాలను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు www.bse.telangana.orgవెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో ఉద్యోగ మేళా

పాలమూరు, అక్టోబర్ 6 : ఈనెల 7న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధి కల్పనశాఖ అధికారి మహమ్మద్‌జానీపాషా తెలిపారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలోని ప్రైవేటు కంపెనీల్లో 150 పోస్టుల భర్తీకి నిర్వహించే ఈ మేళాకు బీఎస్సీ, ఎమ్మెస్సీ, లైఫ్ సైన్సెస్, ఇంటర్మీడియెట్ విద్యార్హత ఉండి 28 సంవత్సరాలలోపు వయస్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పట్టణం పిల్లలమర్రి రోడ్డులో ఉన్న తమ కార్యాలయంలో శనివారం ఉదయం 10:30 గంటలకు జరిగే మేళాకు తమ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, R. RADHIKA, R/o 8-24, Mekalasompalli Village, Maldakal Mandal, Jogulamba Gadwal Dist., (T.S.) I have Changed my Name as S.PAVANI.

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

PLOT FOR SALE
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

WANTED
★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794